# పెదనందిపాడు ఆర్ట్స్ & సైన్స్ కాలేజి

NAAC 'B' Grade

(ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల)

పెదనందిపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522 235.

UGC CARE - Journal Arts & Humanities Sl.No. : 35

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 17 - Issue. 10 - Spl. Edition - October 2020 - ISSN No. : 2456-4702







# తెలుగు జానపద సాహిత్యం, సంస్కృతి - సమాలోచన

## అంతర్జాల అంతర్జాతీయ సదస్సు

15, 16 & 17 అక్టోబర్ 2020.


నిర్వహణ :

## తెలుగు విభాగం

| | | |
|---|---|---|
| 79. "ప్రాచీన జైన సంస్కృతి క్షేత్రం - కొనకొండ్ల : ఒక పరిశీలన" | - డా॥. డి. సహదేవుడు | 354 |
| 80. జానపద వైద్యం - ప్రయోజనాలు | - శశికళ యస్ | 359 |
| 81. ప్రకృతిని ఆరాధించే గిరిజన పండుగలు | - భూక్యా కాశీరామ్ | 364 |
| 82. ఆంధ్రప్రదేశ్‌లోని సంప్రదాయ జానపద కలంకారి దృశ్యకళ | - వై. మనోహరరావు & <br> - ఆచార్య కె. శ్యామల | 368 |
| 83. జానపదుల గౌరమ్మ ఆరాధన | - తంత్రవహి శ్రీరామమూర్తి | 372 |
| 84. జానపద సోయగం - పగటి వేషం | - డా॥. కొమ్మనబోయిన సుజాత | 378 |
| 85. జానపద కళల పై ప్రపంచీకరణ ప్రభావం | - నరేష్ భూక్య | 382 |
| 86. సామెతలు - సామాజిక ప్రయోజనం | - డా॥. కసప నరేందర్ | 385 |
| 87. కాకిపడిగెల ప్రదర్శనా సంప్రదాయం | - సోనబోయిన సతీష్ | 390 |
| 88. తెలుగులో జానపద సాహిత్యం-పాశ్చాత్యుల అధ్యయన విధానం | - గడ్డం నాగేందర్ | 395 |
| 89. నెల్లూరు జిల్లా గ్రామదేవతల కథలు - వైశిష్ట్యం | - తలారి సుజాతమ్మ | 403 |
| 90. జానపద పండుగలు | - ముక్కా విద్యాసాగర్ | 408 |
| 91. భావకవుల భావాలలో జానపద సంస్కృతి - ఆంధ్రప్రశస్తి | - పత్తిపాటి భువనేశ్వరి | 413 |
| 92. జానపద విజ్ఞానంలో సంగీత వాద్యాలు-పరిరక్షణ, పరిపోషణ | - మోత్కూరి అనిల్ కుమార్ | 418 |
| 93. తెలంగాణ జానపద నృత్యాలు | - యం. సతీష్ | 422 |
| 94. ఉత్తరాంధ్ర జానపద సంస్కృతి-సంప్రదాయాలు పండుగలు | - చివుకుల శ్రీలక్ష్మి | 427 |
| 95. జానపద సామెతలు | - చుక్కా గాలయ్యా | 432 |
| 96. గ్రామ దేవత కలికిరి ఎల్లమ్మ తిరునాళ్ళు | - డా॥. పి. కుమారి నీరజ | 437 |
| 97. పాలూరుప్రాంత గంగమ్మ దేవర ఉత్సవ వైశిష్ట్యం - పరిశీలన | - ఎస్. గంగాధరరెడ్డి | 443 |
| 98. అపురూపమైన కళారూపం - పగటివేషం | - డా॥. బశెట్టి ఉపేంద్ర | 447 |
| 99. అనంతపురం జిల్లా జానపద వీధినాటక కళారూపాలు | - డా॥. ఈ.మురళీధర్ | 450 |
| 100. "బతుకమ్మ పండుగ విశిష్టత-పాటలలోని సాహిత్య పరిశీలన" | - లేళ్ళపల్లి శ్రీదేవిరమేష్ | 453 |
| 101. గిరిజనులు (యానాదులు) సంస్కృతి - జీవన విధానం | - పులి చెంచయ్యా | 458 |
| 102. కొల్లేటిపాటలు - గ్రామీణ సంస్కృతి | - తాడేపల్లి వీరలక్ష్మి | 462 |
| 103. జానపద కళలు - యక్షగానము | - డా॥. సి. నర్సింహులు | 467 |
| 104. జానపద గేయ సాహిత్యం - అన్నమయ్యా | -(కోరాడ) భమిడి కమలాదేవి | 470 |
| 105. జానపద కళలు - ప్రపంచీకరణ ప్రభావం | - డా॥. ఉడుము ఝాన్సీ | 473 |

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# జానపద కళలు - యక్షగానము

- డా॥. సి. నర్సింహులు, సహాయ ఆచార్యులు, యం.వి.యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ), మహబూబునగరు.

తెలుగు ప్రాంతములో యక్షగానమును బయలాట, వీధిభాగోతం (వీధి భాగవతం) పేర్లతో వ్యవహరిస్తారు. అయినప్పటికి రెండింటి ప్రదర్శనలో కొంచెం తేడా ఉం టుంది. యక్షగానకళాకారులకు శారీరక ధృఢత్వము కూడా వుండాలి. భాగోతులకు(భాగవతులకు) లేకపోయినా సరిపోతుంది. ఏమైనా సాయంత్రం నుండి తెల్లవార్లు, గ్రామంలో బయలుప్రదేశంలో ప్రదర్శించే ఆట కాబట్టి దీనిని 'బయలాట' అంటారు. పురాణ సంబంధ కథ వుంటుంది. కాబట్టి భాగోతం (భాగవతం)అంటారు. వీధిలో ప్రదర్శించటం వల్ల వీధిభాగోతం(వీధిభాగవతం) అంటారు. ఈ ఆటలు గ్రామ ప్రజల విజ్ఞాన, వినోదాలకు కారణాలు అనడంలో సందేహం లేదు. భారత, రామా యణ, భాగవత మహాకావ్యాలు పండితులకు అర్థమయ్యేవయితే జానపదులకు సులభంగా ఆ మహా కావ్య కథలు అర్థం కావడానికి కొంతమంది కళాకారులు వీటిని వేషాలు వేసి ఆటలు ఆడి వారిని ఆనందములో తేలియాడిస్తారు.

జానపద కళారూపాలలో తోలుబొమ్మలు, పిచ్చుక గుంటలు, దాసర్లు, చిందుభాగవతులు, వీరముష్టి కథలు, గొల్లకళారూపాలు మొదలైనవి ఎన్నో వున్నప్పటికి, గ్రామంలో సాయంత్రం నుండి ఉదయం వరకు ఆబాల గోపాలం, ఇంటిల్లిపాది కలిసి చూసి అందరు ఇష్టపడే జానపద ప్రక్రియ ఈ 'యక్షగానం' యనడంలో సందేహం లేదు. ఇది పూర్వం 'జక్కుల' యను ఒక తెగవారు ప్రదర్శించే కళగా కూడా చెబుతారు. జక్కుల గానం జక్కగానంగా ఆతర్వాత యక్షగానం అయ్యింది. యక్ష గానం కొంచెం ఆడిన తరువాత ఆ వూరి దొరో, రెడ్డో వచ్చి మళ్ళీ మొదటి నుండి ఆడమని ఆజ్ఞాపించేవారు కాబట్టి 'రెడ్డొచ్చె మొదలుపెట్టు' లాంటి సామెతలు పుట్టినవి. యక్షగానం మొదట యక్షులను ఒక జాతి ప్రజలు పాడుకొను కథ వున్న పాట. కాబట్టి యక్షగాన మన్నారు. ఈ యక్షగానం 15వ శతాబ్ది నాటికి ఒక సాహిత్య ప్రక్రియగా స్థిరపడింది. శ్రీనాథుడు రచించిన భీమ ఖండంలో...

**"కీర్తింతు రెద్దాని కీర్తి గంధర్వులు**
**గాంధర్వమున యక్షగాన సరణి"**

యంటు యక్షగానమను పేరు తెలుగు సాహిత్యములో మొదటిసారిగా కనిపిస్తుంది.

ఈ యక్షగాన కళ 'లలిత కళల సమాహార కళ'. ఇందులో చిత్రలేఖనం (పాత్రల అలంకరణ), శిల్పం (పాత్రల ప్రదర్శనతీరు), నాట్యం (పాత్రలు రంగస్థల ప్రదర్శన), కవిత్వం (కవి మాటలు,పాటలు), సంగీతం (తాళం, మద్దెల, హార్మోనియం), అన్ని ఉంటాయి కాబట్టి యక్షగాన కళ 'లలిత కళల సమాహార కళ' యని చెప్పడం అతిశయోక్తి కాదు.

ఈ కళ భారతదేశంలో కర్ణాటక రాష్ట్రంలోని ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, ఉడుపి, శివమొగ్గ జిల్లాలు, కేరళ రాష్ట్రంలోని కాసరగోడు జిల్లాలవారు అత్యధికంగా ఆదరించారు, అభిమానించారు. బెంగుళూరులో ఇంకా బాగా ఆదరించారు. తరువాత ఇది దేశంలోని వివిధ ప్రాంతాలకు పాకింది. అట్లే తెలుగు ప్రాంతానికి కూడా వచ్చింది. పాత్రధారి ముందు పాడుతుంటే వెనుక పాడేవారిని (హిమ్ము+మేళం) హిమ్మేళం అంటారు. అంటే పాత్రధారికి మద్దతుగా పాడే పాట. ఈ హిమ్మేళం వారే తాళాలు కొడతారు. మద్దెల, హార్మోనియం నేర్పరులు వాటిని వాయిస్తారు. తాళం కొట్టే నేర్పరులు కూడా వుంటారు. పాత్రధారి వెంటనే దర్శకుడు వుంటాడు. అతనిని 'ఆటపంతులు' అంటారు. పాత్ర ధరించిన

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

కళాకారునికి ఏదైనా రాకపోతె ఈ ఆటపంతులే పాడుతాడు. తరువాత హిమ్మేళం పాడుతుంది. సంగీత సాహిత్య ప్రదర్శనలతో జానపదులను బాగా ఆకట్టుకొనే కళ ఈ యక్షగానము.

తెలుగు సాహిత్యంలో మొట్టమొదట జానపద కళారూపం గురించి 11వ శతాబ్దంలో నన్నయ భారతావతారికను పరిశీలిస్తే...

**రాజరాజ నరేంద్రుడు నన్నయతో...**

**విమల మతింబురాణములు వింటి ననేకములర్ధ ధర్మ శా**
**స్త్రముల తెఱంగెఱంగితి సుదాత్త రసాన్విత కావ్య నాటక క్ర**
**మముల పెక్కు సూచితి జగత్పరిపూజ్యములైన ఈశ్వరాగ**
**మముల యందు నిల్పితి బ్రకాశముగా హృదయంబు భక్తితోన్.**

**పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రలో...**

**ప్రథమ పురాతన పటుచరిత్రముల**
**గ్రమంద బహునాటకము లాడువారు అని**

**శ్రీనాథుం (వినుకొండ వల్లభరాయు)ని రచనయైన క్రీడాభిరామంలో...**

**లెస్సగాగ కిరాట యీ లేమచరిత**
**మాడుదురు నాటకంబుగ నవనిలోన**

అని విస్పష్టంగా చెప్పడం వల్ల పూర్వం ఏదో ఒక జానపద కళ ప్రదర్శనగా వుండేదని దానిని నాటకం అంటున్నారని తెలుసుకోవచ్చు. ఇది ఏరకమైన నాటకమో నన్నయగాని, పాల్కురికి సోమనగాని, శ్రీనాథుడుగాని తెలుపలేదు. బహుశా దేశీయ కళారూపాలలో బహుళ ప్రచారములో వుండి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న యక్షగానమై వుంటుందని నా అభిప్రాయము.

దక్షిణభారతంలో గోలకొండను పరిపాలించిన కుతుబ్షాహీ వంశ రాజైన ఇబ్రహీం కుతుబ్షా (మల్కిభరాముడు) ఆస్థానంలోని కందుకూరి రుద్రకవి రాసిన "సుగ్రీవ విజయం" తొలి తెలుగు యక్షగానముగా పరిశోధకులు నిర్ణయించారు. ఇది దాదాపు ప్రతి పల్లెటూరిలో ప్రదర్శించిన యక్షగానం. తరువాత తమిళనాడులోని తంజావూరు పాలకుడైన రఘునాథభూపాలుని కొడుకు విజయ రాఘవుని కాలంలో తెలుగు యక్షగానాల రచన విరివిగా సాగింది. ఆ తరువాత హైదరాబాదు రాష్ట్ర పాలకులైన ఆసఫ్షాహీ రాజుల కాలంలో కూడా ఈ ప్రక్రియ పరిఢవిల్లింది. స్వాతంత్ర్యానంతరము సినిమా, టీవీలు రానంత వరకు ప్రజల విజ్ఞాన, వినోద సాధనములు జానపద కళలే.

ప్రస్తుతము అంతరించిపోతున్న జానపద కళలలో యక్షగానం ఒకటి. ఒకప్పుడు పల్లెటూర్లలో బహుళ ప్రదర్శనలు జరిగిన యక్షగానాల గురించి అందులో 'రామాంజనేయ యుద్ధం' అనే యక్షగానాన్ని ఉదాహరణగా కొంత పరిశీలిద్దాం.

**పల్లెటూళ్ళో ప్రదర్శింపబడిన వాటిలో...**

- సుగ్రీవ విజయం (వాలి సుగ్రీవుల కథ)
- గరుడాచలం (చెంచులక్ష్మి)
- పద్మవ్యూహం (అభిమన్యుని వధ)
- సారంగధర (చిత్రాంగి కథ)
- భీమసేన విలాసం (కీచక వధ)
- కూచకొండ రామాయణం (సుందరకాండ)
- గోపన్న (భక్త రామదాసు)
- గయోపాఖ్యానము (కృష్ణార్జున యుద్ధం)
- యయాతి చరిత్ర (రామాంజనేయ యుద్ధం) మొదలగునవి.

**ఇప్పుడు రామాంజనేయ యుద్ధం గురించి...**

యక్షగానాలలో పాటలను దరువులు అంటారు. ఒక్కొక్క పాట ఒక్కొక్క దరువులో, భిన్నతాళగతిలో వుంటాయి. ఆది తాళం, జంపె తాళం, ఏకతాళం మొదలగునవి.

ఆట ప్రారంభంలో విఘ్నం కలగకుండా విఘ్నేశ్వర

ప్రార్థన చేస్తారు. విఘ్నేశ్వర పాత్రధారి ప్రవేశించి ఆటకు శుభం కలుగునట్లు ఆశీర్వదిస్తాడు.

కథలో యయాతి వేటకు వెళ్ళినప్పుడు, వశిష్ట విశ్వా మిత్రులకు నమస్కరించినపుడు ఒక దరువు

దరువు :

**గురువరోత్తమా!**
**చరణములకు పూజచేసెదన్**
**కరుణాకర భక్తోద్దరణ భయహరణ**
**శుభచరణములకు నేడు నేను పూజజేసెదన్.**

విశ్వామిత్రునితో...

దరువు :

**వందనము మీ పాదారవిందములను పొందుగా పూజింతును**
**ముందున్న జన్మము నందున్న నగముల**
**ముందెన గాధి నందన నేడు.**

**విశ్వామిత్రుడు రామునితో...**

**దరువు :**

**తెలిపెదాను రామా ! ఘనవార్త బలధామా !**
**ఆలకించి విను నీలవర్ణ పరిశీలము దెలిపెదను.**

**విశ్వామిత్రుడు యయాతి మీద కోపముతో...**

**దరువు :**

**భ్రష్ట నా పాదంబులు ముట్టబోకు రా! పా**
**పిష్ట నీ కిట్టి మధమా!**

**యయాతి విశ్వామిత్రునితో...**

**దరువు :**

**అల్ల మునివల్లభ ! నా వల్ల నేరమేమి స్వామి**
**యుల్లమందున కోప మల్లుకొనకు మౌనిసాంద్రా!**

ఈ విధంగా యక్షగానములో ఎన్నెన్నో దరువులను చెప్పుకోవచ్చు.

## ఆధార గ్రంథాలు :


1. భారతావతారిక : నన్నయ
2. పండితారాధ్య చరిత్ర : పాల్కురికి సోమన
3. భీమఖండం : శ్రీనాథుడు
4. ఆంధ్రుల సాంఘీక చరిత్ర : సురవరం ప్రతాపరెడ్డి
5. సమగ్రాంధ్ర సాహిత్యం : ఆరుద్ర
6. రామాంజనేయ యుద్ధం (యక్షగానం) రచన : బెల్లాది నాగప్ప


❖ ❖ ❖